ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం ఈ రోజు న్యూ ఢిల్లీలో మన విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ అధ్యక్షతన జరుగుతుంది.
2. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా దేశ సరిహద్దుల్లో పర్యటించి భద్రతా సమావేశాలు జరుపుతున్నారు,
3. కాంగో, ఉగాండా దేశాలలో ఎబోలా వ్యాధి వ్యాప్తి నేపథ్యంలో పౌర విమానయాన శాఖ అంతర్జాతీయ విమాన సేవలకు అనేక కొత్త నిబంధనలు జారీ చేసింది.
4. ఐపీఎల్ క్రికెట్ లో ఈ రోజు మొదటి క్వాలిఫయర్ మ్యాచ్ ధర్మశాలలో రాయల్ చాలెంజెర్స్ బెంగళూర్ కి, గుజరాత్ టైటాన్స్ కి మధ్య జరుగుతుంది.

---------------------------------------

**QUARD MEETING**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మొటెగి, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పాల్గొంటారు. ప్రాధాన్యత కలిగిన రంగాలలో క్వాడ్ సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై ఈ మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకుంటారు, అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న క్వాడ్ కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తారు. దీనితో పాటు, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఉమ్మడి ఆందోళన కలిగించే ఇతర అంతర్జాతీయ అంశాలపై వారు చర్చిస్తారు. ఆస్ట్రేలియా, జపాన్ దేశాల విదేశాంగ మంత్రులు నిన్ననే ఢిల్లీకి చేరుకున్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 23న భారతదేశానికి చేరుకున్నారు.

ప్రపంచవ్యాప్త అనిశ్చితి, పశ్చిమ ఆసియా సంక్షోభం నెలకొన్న తరుణంలో ఈ ఏడాది విదేశాంగ మంత్రుల సమావేశం జరుగుతోంది. భారతదేశం, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలతో కూడిన క్వాడ్, ప్రధానంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత  స్థిరత్వంపై దృష్టి సారించే ఒక కీలక కూటమిగా అవతరించింది. ఈ కూటమికి ప్రస్తుత అధ్యక్ష దేశంగా ఉన్న హోదాలో భారతదేశం ఈ సమావేశానికి ఆతిథ్యం ఇస్తోంది. ప్రపంచ సంక్షేమం కోసం ఒక శక్తిగా పనిచేయాలనే నిబద్ధతతో, అలాగే సంపన్నమైన, అందరినీ కలుపుకొనిపోయే బహిరంగ, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ ప్రాంతానికి మద్దతు ఇవ్వడానికి క్వాడ్ దేశాలు చేతులు కలిపాయని డాక్టర్ జై శంకర్ చెప్పారు. వివిధ quad విదేశాంగ మంత్రులతో ఆయన ద్వాయిపయక్షిక చర్చలు కూడా జరిపారు. ఆరోగ్య భద్రత, వాతావరణ మార్పులు, కీలకమైనఅభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు,   ఈ ప్రాంతంలోని దేశాల సముద్ర పరిధిపై అవగాహన వంటి సమకాలీన అంశాల పైన చర్చలు జరుగుతున్నాయి.

**NSD**

--------------------------------

**PREZ - SIKKIM VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి మూడు రోజుల పాటు సిక్కిం పర్యటనకు వెళ్లనున్నారు. సిక్కిం పర్యటనలో భాగంగా ఆమె వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పలు ప్రాంతాలను సందర్శిస్తారు. ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు సిక్కిం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈరోజు సాయంత్రం రాష్ట్రపతి గ్యాంగ్‌టక్‌లోని 'నామ్‌గ్యాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టిబెటాలజీ'ని సందర్శిస్తారు. తన సిక్కిం పర్యటన మొదటి రోజైన ఈరోజు ఆమె నామ్‌గ్యాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టిబెటాలజీతో పాటు ఆర్కిడేరియంను కూడా సందర్శిస్తారు, అలాగే గ్యాంగ్‌టక్‌లో మహిళల కోసం ఉద్దేశించిన 'పింక్ బస్సులను' జెండా ఊపి ప్రారంభిస్తారు. రేపు రాష్ట్రపతి ముర్ము నాథూలా పాస్ ను సందర్శించి, అక్కడ విధుల్లో ఉన్న సైనికులతో ముచ్చటిస్తారు. అదే రోజున ఆమె గ్యాంగ్‌టక్‌లోని సిక్కిం విశ్వవిద్యాలయం కాన్వొకేషన్ వేడుకకు కూడా హాజరవుతారు. ఈ వేడుకలో దాదాపు 14 వేల డిగ్రీలను ప్రదానం చేయనున్నారు. ఇక పర్యటన చివరి రోజైన ఎల్లుండి, గ్యాంగ్‌టక్‌లోని పాల్జోర్ స్టేడియంలో

జరిగే ఒక కార్యక్రమంలో సిక్కిం పోలీసులకు ఆమె 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' ను బహూకరిస్తారు.

**NSD**

-------------------------------

**AMIT SHAH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాబోయే కొన్ని రోజుల పాటు భారతదేశ సరిహద్దు ప్రాంతాలలో పర్యటించనున్నారు, అలాగే భద్రతకు సంబంధించిన సమీక్షా సమావేశాలను నిర్వహించనున్నారు. నిన్న రాత్రి ఆయన రాజస్థాన్‌లోని బికనీర్‌కు చేరుకున్నారు. హోంమంత్రి ఈరోజు ఉదయం బి.ఎస్.ఎఫ్ కి చెందిన శాంచూ సరిహద్దు చౌకీ ని సందర్శిస్తారు. అక్కడ ఆయన భద్రతా దళాల సిబ్బందితో ముచ్చటించడంతో పాటు, వారి కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం బికనీర్‌లోని సరిహద్దు ప్రాంత భద్రతా పరిస్థితిని ఆయన సమీక్షిస్తారు.

**NSD**

-------------------------------

**DGCA - EBOLA SOP**

డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా దేశాలలో ఎబోలా వ్యాధి విజృంభణను ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించిన నేపథ్యంలో, విమానయాన సంస్థల కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఒక ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని జారీ చేసింది. ఉగాండా, కాంగో దేశాలతో విమాన సర్వీసులు నడిపే విమానయాన సంస్థలు, ప్రయాణికులు విమానం దిగడానికి ముందే వారి నుండి స్వీయ-ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా పూరించుకుని సేకరించాలని డీజీసీఏ పేర్కొంది. ప్రస్తుత ఎబోలా ముప్పు దృష్ట్యా, జ్వరం, నీరసం, కండరాల నొప్పులు, తలనొప్పి, గొంతు నొప్పి, వాంతులు లేదా విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న ఎవరైనా వెంటనే విమాన సిబ్బందికి నివేదించాలని, అలాగే విమానాశ్రయానికి చేరుకున్నాక ఇమ్మిగ్రేషన్ లేదా వైద్య విభాగాలకు సమాచారం అందించాలని విమానంలోనే అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రయాణికులకు తెలియజేయాలని ఆదేశించింది. అంతేకాకుండా, భారతదేశానికి చేరుకున్న 21 రోజుల లోపు

ఇలాంటి లక్షణాలు కనిపిస్తే, ప్రయాణికులు నిర్దేశిత ఆసుపత్రుల నుండి వైద్య సహాయం పొందాలని విమానాశ్రయ ఆరోగ్య కార్యాలయానికి సమాచారం అందించాలని డీజీసీఏ స్పష్టం చేసింది. విమానంలో ఎవరికైనా ఎబోలా లక్షణాలు ఉన్నట్లు అనుమానం వస్తే, సదరు ప్రయాణికుడిని విమానం వెనుక భాగానికి మార్చాలని, వీలైతే ఆ ప్రయాణికుడి ముందు ఉన్న మూడు వరుసల సీట్లను పక్క సీట్లను ఖాళీగా ఉంచాలని ఈ ఎస్ఓపీ నిర్దేశించింది. అలాగే విమానయాన సంస్థలు తమ వద్ద తగినంత మొత్తంలో త్రి-పొరల మాస్కులు, డిస్పోజబుల్ గ్లౌజులు, పీపీఈ కిట్లు, హ్యాండ్ శానిటైజర్లు బయో-హాజార్డ్ వ్యర్థాల డిస్పోజల్ బ్యాగులను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

**NSD**

--------------------------------

**HAJ**

భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన లక్షలాది మంది ప్రజలు ఈరోజు సౌదీ అరేబియాలో హజ్ యాత్రను నిర్వహించనున్నారు. ఐదు రోజుల హజ్ ఆచారాల ప్రారంభానికి సూచికగా, యాత్రికులు నిన్ననే మినాలోని టెంట్ సిటీకి చేరుకున్నారు. ఈరోజు తెల్లవారుజామున ప్రార్థనలు చేసిన తర్వాత, వారు హజ్ యాత్రలో ప్రధాన ఆచారమైన ప్రార్థనల పఠనం కోసం అరాఫత్ మైదానానికి బయలుదేరుతారు. దేవుని క్షమాపణను వేడుకుంటూ, ప్రార్థనలు చేస్తూ వారు రోజంతా అక్కడే గడుపుతారు. యాత్రికులు నిమ్రా మసీదులో హజ్ ప్రసంగాన్ని వింటారు, అలాగే సాయంత్రం ముజ్దలిఫాకు బయలుదేరడానికి ముందు మధ్యాహ్నం అపరాహ్న ప్రార్థనలను కలిపి చేస్తారు. ఆ తర్వాత, జంతు బలి సైతాన్ పైన ప్రతీకాత్మకంగా రాళ్లు రువ్వే ఆచారం కోసం యాత్రికులు రేపు ఉదయం తిరిగి మినాకు చేరుకుంటారు.

**NSD**

--------------------------------

**IMD-WEATHER**

భారత వాతావరణ శాఖ ఈరోజు ఢిల్లీలో వడగాల్పుల తీవ్రత దృష్ట్యా 'యెల్లో అలర్ట్' జారీ చేసింది. జాతీయ రాజధాని ప్రాంతంలో వడగాల్పుల పరిస్థితులు రేపటి వరకు కొనసాగే

అవకాశం ఉందని, గరిష్ట ఉష్ణోగ్రతలు 44 నుండి 46 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేసింది. హర్యానా, చండీగఢ్, తూర్పు మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, విదర్భ  పశ్చిమ రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో ఈరోజు తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, ఉత్తరాఖండ్  పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు పగటిపూట ఇలాంటి వాతావరణ పరిస్థితులే కొనసాగుతాయి. మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, ఉత్తరప్రదేశ్  విదర్భ ప్రాంతాలలో ఈరోజు రాత్రి పూట కూడా వేడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

--------------------------------

**JAMMU & KASHMIR ROPEWAY**

జమ్మూ కాశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతంలో ఒక పెద్ద సాంకేతిక లోపం కారణంగా గుల్మార్గ్ గొండోలా రోప్‌వే కార్యకలాపాలు నిలిచిపోయిన నేపథ్యంలో, కేబిన్లలో చిక్కుకుపోయిన పర్యాటకులందరినీ సురక్షితంగా రక్షించారు. కేబుల్ కార్‌లోని 65 కేబిన్లలో 300 మందికి పైగా పర్యాటకులు చిక్కుకుపోయారని, కొందరు భూమికి దాదాపు 500 అడుగుల ఎత్తులో వేలాడుతుండటంతో మహిళలు, పిల్లలతో సహా పర్యాటకులలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని అధికారులు తెలిపారు.

**NSD**

--------------------------------

**IPL-PLAYOFFS**

ఐపీఎల్ ప్లేఆఫ్ క్రికెట్‌లో, డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈరోజు ధర్మశాలలో జరగబోయే క్వాలిఫైయర్-1లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఐపీఎల్ 2026 ఫైనల్‌కు చేరుకుంటుంది, అయితే ఓడిన జట్టుకు క్వాలిఫైయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తుంది.

రేపు మొహాలీలోని న్యూ చండీగఢ్‌లో రాత్రి 7:30 గంటలకు జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తలపడనున్నాయి.

**QUARD MEETING**

External Affairs Minister Dr S Jaishankar will host the Quad Foreign Ministers' Meeting in New Delhi today. Foreign Minister of Australia Penny Wong, Foreign Minister of Japan Toshimitsu Motegi and US Secretary of State Marco Rubio will participate in the meeting. The Ministers will exchange views on advancing Quad cooperation across priority areas, review progress on ongoing Quad initiatives, and reflect on recent developments in the Indo-Pacific region and other international issues of mutual concern. The Foreign Ministers of Australia and Japan arrived in Delhi yesterday. US Secretary of State Marco Rubio had arrived for a four day visit to India on the 23rd of this month. ***"The Foreign Ministers' Meeting this year comes at a time of global uncertainty and West Asia crisis. The QUAD comprising India, the US, Australia and Japan, has emerged as a key grouping largely focusing on peace, security and stability in the Indo-Pacific region. India is hosting the meeting in its capacity as the current chair of the coalition. The QUAD nations have come together with a commitment to work as a force for global good and to support an open, free, and inclusive Indo-Pacific that is prosperous and resilient. Quad has adopted a positive and practical agenda focusing on contemporary issues and challenges such as health security, climate change, critical and emerging technologies, and strengthening the maritime domain awareness of regional countries.***

**PREZ - SIKKIM VISIT:** President Droupadi Murmu will undertake a three-day visit to Sikkim beginning today. During her stay in Sikkim, she will attend various events and visit several places. The Sikkim government has made elaborate arrangements to welcome her. In the evening, the President will visit the Namgyal Institute of Tibetology in Gangtok.

Tomorrow, President Murmu will visit Nathu La Pass, where she will interact with soldiers deployed at Nathula. On the same day, she will also grace the convocation ceremony of Sikkim University in Gangtok. On the final day of the visit, she will present the President’s Police Colour to the Sikkim Police at an event to be held at Paljor Stadium in Gangtok. ***President Droupadi Murmu will visit Namgyal Institute of Tibetology today on the first day of her visit to Sikkim. President Murmu will also visit the Orchidarium and flag off Pink buses for women in Gangtok. Tomorrow she will visit the Nathula pass and also attend the convocation of the Sikkim University at Gangtok. Nearly 14 thousand degrees will be awarded in the ceremony. On the last day of her visit, President Murmu will present the President of India’s Police Colour to the Sikkim Police at Paljor Stadium in Gangtok.***

**<><><>**

**Amit Shah**

Union Home Minister Amit Shah will visit India's border regions over the next few days and hold security-related meetings. Mr Shah reached Bikaner in Rajasthan last night. Home Minister will visit the BSF's Sanchu Border Outpost this morning, where he will interact with the security forces personnel and inaugurate welfare schemes for them. In the afternoon, he will review the security situation in the border region in Bikaner.

**DGCA - EBOLA SOP:** Directorate General of Civil Aviation (DGCA) has issued a Standard Operating Procedure for airlines following the World Health Organization’s declaration of the Ebola disease outbreak in the Democratic Republic of Congo and Uganda as a Public Health Emergency of International Concern. The DGCA said airlines operating connectivity with Uganda and Congo are required to ensure mandatory filing and collection of self-declaration forms before passengers disembark. It added that airlines must make an in-flight announcement advising passengers that, in view of the current Ebola threat, anyone experiencing symptoms such as fever, weakness, muscle pain, headache, sore throat, vomiting, or diarrhoea should immediately report to the crew and inform immigration or medical units on arrival. The DGCA further stated that if such symptoms develop within 21 days of arrival in India, travellers should seek medical assistance from designated hospitals and inform the airport health

office.For suspected cases onboard an aircraft, the SOP directs that the passenger should be relocated to the rear of the aircraft, and if possible, three rows in front and adjacent seats should be kept vacant. Airlines have also been instructed to maintain adequate stock of triple-layer masks, disposable gloves, PPE kits, hand sanitisers, and bio-hazard disposal bags.

**IMD-WEATHER:** India Meteorological Department (IMD) has issued a yellow alert for heat wave conditions today in Delhi. Heat wave conditions in the National Capital are expected to continue till tomorrow, with maximum temperatures remaining between 44 and 46 degrees Celsius. Severe heat wave conditions are likely also today in places over Haryana, Chandigarh, East Madhya Pradesh, Punjab, Uttar Pradesh, Vidarbha and West Rajasthan. Similar weather conditions will persist during the day in parts of Chhattisgarh, Coastal Andhra Pradesh, East Rajasthan, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha, Telangana, Uttarakhand and West Madhya Pradesh. IMD also predicted warm night conditions tonight over Madhya Pradesh, Odisha, Telangana, Uttar Pradesh and Vidarbha.

**Jammu & Kashmir ropeway**

In Jammu and Kashmir, all tourists stranded in cabins of the Gulmarg Gondola ropeway have been rescued safely after a major technical snag halted operations at the famous tourist resort. Officials said, more than 300 tourists were trapped inside 65 cabins of the cable car, some hanging nearly 500 feet above the ground, triggering panic among tourists, including women and children..

**IPL-PLAYOFFS:** In IPL playoff cricket, defending champions Royal Challengers Bengaluru will take on Gujarat Titans in Qualifier One in Dharamshala today. The match is scheduled to begin at 7:30 PM. The winner of the match will advance directly to the IPL 2026 final, while the losing side will get another opportunity in Qualifier Two. Tomorrow, Sunrisers Hyderabad will face Rajasthan Royals in the Eliminator in New Chandigarh, Mohali at 7:30 PM.

**SHUKLA :: JAIRAJ MP-I 26.05.2026**

**HAJ**

The millions of people from across the world including India will perform Haj in Saudi Arabia today. Marking the beginning of five-day Haj rituals, pilgrims converged at tent city of Mina yesterday. After offering pre-dawn prayers, they will proceed to plains of Arafat today for the main ritual of Haj -reciting prayers. They will spend the day there praying and asking for God's forgiveness. The pilgrims will listen the Khutba-e-Haj or Haj Sermon at Nimra mosque and offer midday and afternoon prayers together before leaving for Muzdalifah in the evening. The pilgrims will return to Mina tomorrow morning for ritual of animal sacrifice and symbolic stoning of devil.

**SHAMIM IRFAN/URDU UNIT/MAIL/0635**